సాగు నీరు అందించాలి

• కలెక్టర్ కోయ శ్రీహర్ష

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, మార్చి 20 : జిల్లాలో ఎస్సారెస్పీ ఆయకట్టు కింద యాసంగి పంట పొలాలు ఎండి పోకుండా సాగునీరు సరఫరా చేయాలని అధికారులను కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో డి-83 కెనాల్ కింద యాసంగి పంటకు సాగునీటి విడుదలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యాసంగి పంటకు 7 తడులకు గానూ 6 తడుల నీటిని ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. వేసవి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిపోవడం, ఎస్సారెస్పీ నుంచి ఆశించిన స్థాయిలో నీరు విడుదల కాకపోవడం, ఎండ తీవ్రతతో ఆవిరిలో కొంత నీరు నష్టపోవడం వంటి కారణాలతో చివరి ఆయకట్టు ప్రాంతాల్లో పంట పొలాలకు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదన్నారు. అందుబాటులో ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ఎస్సారెస్పీ కాల్వలపై ఎక్కడా నీటి వృథా కాకుండా చూడాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, మంథని ఈఈ బల రామయ్య, అధికారులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పించండి

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 20 : ఎన్టీపీసీలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పించాలని రామగుండం ఎన్టీపీసీ భూనిర్వాసితుల సంఘం గురువారం కలెక్టర్‌ను కలెక్టరేట్‌లో కలిసి విన్నపించారు. కరీంనగర్ ఎంప్లాయిస్ జాబితా ప్రకారం.. 463 మంది నిర్వాసితులు, పెద్దపల్లి ఎంప్లాయిస్ అర్హుల జాబితా ప్రకారం.. 216 మంది ఈ రెండు జాబితాలను పరిగణంలోకి తీసుకొని నిర్వాసితులకు డబ్ల్యూ 0,1 మజ్దూర్ ఉద్యోగాలు కల్పించాల్సి ఉందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు ప్రభంజన్‌రెడ్డి, నిర్వాసితులు స్వరూప, సతీశ్, రాజకొమురయ్య తదితరులున్నారు.

సజావుగా 'పది' పరీక్షలు నిర్వహించాలి

రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

పెద్దపల్లి , మార్చి 20 : జిల్లాలో 10వ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సూచించారు. గురువారం హైదరాబాద్ నుంచి 10వ తరగతి పరీక్షల నిర్వహణ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స మీక్షించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని పరీక్షల నిర్వహణపై వివరించారు. జిల్లాలో 7393 మంది విద్యార్థులకు గానూ 41 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్లకు శిక్షణ అందించామని తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. ఈ సమావేశంలో డీఈవో డీ మాధవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సుల్తానాబాద్ : పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంఈవో రాజయ్య

పది పరీక్షలకు అంతా సిద్ధం

సుల్తానాబాద్, మార్చి 20 : నేటి నుంచి ప్రారంభం కానున్న పది పరీక్షలకు అంతా సిద్ధం చేశామని మండల విద్యాధికారి అరెపల్లి రాజయ్య అన్నారు. గురువారం మండలంలోని నాలుగు పది పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పట్టణంలో ప్రభుత్వ హైస్కూల్‌తో పాటు, సేయింట్ మేరీస్ పాఠశాలలో మరో సెంట ర్‌ను ఏర్పాటు చేయగా, మరో రెండు పరీక్షా కేంద్రాలను గర్రెపల్లిలో ఏర్పాటు చేశారు. టీఎస్ఎంఎస్ గర్రెపల్లి, అలాగే సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల గర్రెపల్లిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ధర్మారం, మార్చి 20 : మండలంలో పది పరీక్షలు నిర్వహణకు పాఠశాలల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండల వ్యాప్తంగా 756 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో ప్రభాకర్ తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్, మార్చి 20 : మండలంలో పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో మహేశ్ తెలిపారు.

దేశాన్ని రక్షించుకునే బాధ్యత యువతదే

అంతర్గాం, మార్చి 20: కుల మత రాజకీయాల నుంచి దేశాన్ని రక్షించుకునే బాధ్యత యువతపైనే ఉందని పీవైఎల్ జిల్లా కార్యదర్శి బండి అశోక్ అన్నారు. పెద్దంపేటలో భగత్ సింగ్ రాజ్ గురు సిక్కుదేవు 94వ వర్ధంతి సభకు సంబంధించి వాల్ పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్, మల్లన్న, భూమన్న, రాజయ్య, రాములు, రాజేందర్, శ్రీనివాస్, మహేశ్ పాల్గొన్నారు.

వార్షిక లక్ష్యాలను సాధించాలి

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 20: వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు ఇంకా వారం రోజుల గడువే ఉందని ఆర్జీ-2 జీఎం వెంకటయ్య అన్నారు. ఈ మేరకు గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓసీపీ-3, వకీల్‌పల్లి గని ఉత్పత్తికి సంబంధించి విషయాలపై, యంత్రాల పనితీరు, పని స్థలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆర్జీ-2ను ముందంజలో నిలుపాలని, రాబోయే పది రోజుల్లో అప్రమత్తతో వార్షిక లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ సమావేశంలో ఇంజినీర్ నరసింహారావు, పీ వో నెహ్రూ, ఎస్‌వో టూజీఎం రాముడు, ఎర్రన్న, ఇంజినీర్ రాజాజీ, సంతోష్‌కుమా ర్, మురళీకృష్ణ, అనిల్‌కుమార్, దేశాయి, చంద్రశేఖర్, మెహ్రో, ధనుంజయ, రామచంద్ర, భారత్ కుమార్, రవికిరణ్, సుభాష్, నర్సింహులు, షరీఫ్ మహ్మద్, పండరీనాథ్, సునీత, పాపయ్య, అజీజ్ పాల్గొన్నారు.

జీడీకే-2 ఇంక్లైన్‌లో అవగాహన

గోదావరిఖని, మార్చి 20 : వేసవి కాలంలో సింగరేణి కార్మికులు తీసుకోవాల్సిన ఆరోగ్య సంరక్షణ, వడదెబ్బ నివారణ చర్యలపై బుధవారం జీడీకే -2 ఇంక్లైన్‌లో ఆర్జీ-1 మెడికల్ సూపరిండెంటెంట్ కే పద్మ అవగాహన కల్పించారు. వేసవికాలంలో ఉద్యోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార పదార్థాలు, వడదెబ్బ నివారణ చర్యలను వివరించారు. ఇక్కడ గని మేనేజర్ ఎస్‌కే అల్లాఉద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ టీ శంకర్, సెక్షన్ ఇన్‌చార్జి డీ గణేశ్ పాల్గొన్నారు.

డిజిటల్ విద్యా విధానంపై..

కాల్వశ్రీరాంపూర్, మార్చి20 : ఇప్పలపల్లి క్రీసెంట్ పాఠశాలలో డిజిటల్ విద్యా విధానంపై విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌డబ్ల్యూ ఆయాజ్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేలా విద్యను అందిస్తున్నామన్నారు.

మహిళ ల ఆర్థిక అభ్యున్నతే సమాజ అభివృద్ధి

మంథని, మార్చి 20 : మహిళల ఆర్థిక అభ్యున్నతే సమాజ అభివృద్ధి అని ఆర్ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అనూష, క్షేత్ర పరిశీలకుడు శేఖర్ సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలోని సెర్ప్ కార్యాలయంలో ఆర్ఏ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎస్‌హెచ్‌జీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదాయ మార్గాలపై మహిళలకు అవగాహన ఉండాలన్నారు. దీర్ఘకాలిక వ్యాపార అభివృద్ధి కోసం వ్యాపార నైపుణ్యాలు, లింగ సమానత్వంపై చర్చించారు. ఏపీఎం పద్మ, మహిళలు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

కోల్‌సిటీ, మార్చి 20: ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని 33వ డివిజన్‌లో కరీంనగర్ మెడికవర్ దవాఖాన సహకారంతో చేపట్టిన ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన లభించింది. డివిజన్‌కు చెందిన సింగరేణి రిటైర్డు కార్మికులు, స్థానికులు దాదాపు 200 మంది వరకు హాజరు కాగా, దవాఖాన ఫిజీషియన్ వైద్యులు నాగరాజు, వేణు, డీఎంవో హర్షిత్ వైద్య పరీక్షలు చేశారు. గుండె, బీపీ తదితర వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి మందులు పంపిణీ చేశారు.

గోదావరి మళ్లే నిండుగా మారాలి

కోల్‌సిటీ, మార్చి 20: గోదావరి తల్లి కన్నీటి గోస తీర్చాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకుడు బొడ్డు రవీందర్ చేపట్టిన మహాపాదయాత్రకు ఆ అమ్మవారు శక్తిని ప్రసాదించాలని రామగుండం నగర పాలక సంస్థ 12వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ వేడుకున్నారు. గోదావరిఖనిలోని అమ్మవారి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలను చీల్చుతూ గోదావరి నది మళ్లీ నిండుగా ప్రవహించేలా అమ్మవారి దీవెనలు ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో రాసమల్ల విజయ్, మేకల నవీన్, ఎర్రోళ్ల రాజు, కుంచం శ్రీకాంత్, పవన్, మారుపాక కవిత, మేకల శిరీష పాల్గొన్నారు.

పది విద్యార్థులకు వీడ్కోలు

ధర్మారం, మార్చి 20 : పెర్కపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం, ఎంఈవో పోతు ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు పది పరీక్షలు బాగా రాయాలని, 10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు.

పరీక్ష సామగ్రి అందజేత

ముత్తారం, మార్చి 20: మండలంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్, పెన్నులను పూర్వ విద్యార్థిని బండారి అఖిల విద్యార్థునులకు అందజేశారు. చదువుకున్న పాఠశాలపై ఉన్న మక్కువతో పరీక్షా సామగ్రి అందించిన అఖిలను ఉపాధ్యాయులు అభినందించారు.

పది విద్యార్థుల వీడ్కోలుకు హాజరై..

- అస్వస్థతతో ప్రైవేట్ ఉపాధ్యాయుడు మృతి
- పెద్దపల్లి జిల్లా అడ్డగుంటపల్లిలో విషాదం

బలసాని సత్యం

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 20 : పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు ఇచ్చేందుకు వచ్చి ఫొటోలు దిగుతున్న ఓ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు అంతలోనే అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే.. గోదావరిఖని పట్టణంలోని అడ్డగుంటపల్లిలో గల శ్రీరామ విద్యానికేతన్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బలసాని సత్యం(46) పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలకు హాజరయ్యారు. వారికి ఆల్‌ది బెస్ట్ చెపుతూ ఫొటోలు దిగుతుండగా అంతలోనే అస్వస్థతకు గురికావడంతో తోటి ఉపాధ్యాయులు గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. అనంతరం అక్కడి నుంచి కరీంనగర్‌కు తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. రాంనగర్‌కు చెందిన సత్యం గత పాతికేళ్లుగా ఉపాధ్యాయుడిగా విద్యాసేవలు అందిస్తుండగా, అతని మృతితో పాఠశాలలో విషాదం నెలకొంది. ఉపాధ్యాయుడి మృతితో పాఠశాల యాజమాన్యం, తోటి ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

11 మందికి కారుణ్య నియమాకపత్రాలు

యైటింక్లయిన్ కాలనీ మార్చి 20 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో 11 మందికి కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. గురువారం జీఎం కార్యాలయంలో జీఎం బండి వెంకటయ్య వారిని అభినందించి, నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి జీ రవీందర్, ఎస్ఓటుజీఎం రాముడు, డీజీఎం(ప) అనిల్‌కుమార్, ఐఈడీ మురళీకృష్ణ, డీవైపీఎం వంశీధర్, మహిపాల్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ముత్తారం, మార్చి 20 : మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన వేల్పుల పెద్ది రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ. 4 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేశ్, నాయకులు రాములు సదానందం, గణేశ్ పాల్గొన్నారు.

మహాధర్నాలో ఎస్ఐసీ ఏజెంట్లు

ముత్తారం, మార్చి 20 : దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో మంథని, ముత్తారం ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజెంట్లు మాట్లాడు తూ, పాలసీదారులకు బోనస్ పెంచ డం కోసం, పాలసీలపై విధించే జీఎస్టీని తొలగించడం కోసం ఈ మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో ఏజంట్లు వాజీద్ పాషా, పాలోజీ నర్సింహాచారి, తన్నీ రు లక్ష్మణ్, కొప్పుల బాలయ్య, మాచిడి రమేశ్ గౌడ్ పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్

సుల్తానాబాద్, మార్చి 20 : డిగ్రీ చదువుతున్న, పూర్తి చేసిన విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు పొందడానికి కావాల్సిన స్కిల్స్ పెంపొందడానికి 7 రోజుల ఉచిత ట్రైనింగ్ ప్రోగ్రాం ఇస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీవాణి పీజీ కళాశాలలో ఈ నెల 27 ఉదయం 10 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. శిక్షణ పూర్తయిన వెంటనే మెగా జాబ్‌మేళా నిర్వహిస్తారని తెలిపారు. 7893186719, 7893082090 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

బిల్లు ఆమోదంపై హర్షం

జ్యోతినగర్ (రామగుండం), మార్చి 20: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించడంపై రామగుండం పట్టణ మాదిగ ఐక్య వేదిక నాయకులు హ ర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురు వారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ నేత మం దకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు రమేశ్ మాదిగ, సురేశ్, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి వికసిత్ భారత్

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 20 : గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రతిష్టాత్మకంగా శుక్రవారం, శనివారం వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, చైర్ పర్సన్ డాక్టర్ జై కిషన్‌ఝా, నోడల్ ఆఫీసర్ సాంబ శివరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి చెందిన భారత దేశం మా ర్గం సుమగం అనే అంశంపై మూడు నిమిషాల పాటు మాట్లాడాల్సి ఉంటుందన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★శ్రీ ఆగస్త్య విద్యాసంస్థలో పనిచేయుటకు టీచర్స్ కావలెను. అడ్రస్: చైతన్య యువజన సంఘం, భగత్‌నగర్, KNR. ఇంటర్వ్యూ తేది: 23-3-25 న, Cell: 89777 35985/89777 35989.
NTK-0000

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

తాగునీటికి ఎద్దడి లేకుండా చూడాలి

మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్

సుల్తానాబాద్, మార్చి 20 : తాగునీటి ఎద్దడిని అరికట్టాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ సూచించారు. గురువారం ముందస్తు చర్యల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు సుగ్లాంపల్లి, రామునిపల్లిల్లో పైప్‌లైన్, డ్రైనేజీ వ్యవస్థను మున్సిపల్ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నియాజ్ మాట్లాడుతూ, వేసవిలో నీటి ఎద్దడి సంభవించే అవకాశాలున్నాయని, దానికి అనుగుణంగా తగిన చర్యలు తీసుకునేందుకు మున్సిపల్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడా రిపేర్ వచ్చినా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంగా ఉండరాదని సూచించారు.

స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ నియాజ్

కమ్యూనిస్టులను రూపుమాపడానికి కుట్రలు

- బడ్జెట్‌ను అంకెలగారెడీకి పరిమితం చేయొద్దు
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

కోల్‌సిటీ, మార్చి 20 : దేశంలో కమ్యూనిస్టులను రూపుమాపడానికి మోదీ సర్కారు కుట్రలు చేస్తున్నదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో గురువారం నిర్వహించిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో నక్సలిజంను, కమ్యూనిస్టులను రూపుమాపడానికి మోదీ, అమిత్ షాలు చేస్తున్న నిరంకుశత్వ విధానం సరైంది కాదన్నారు. ప్రస్తుత విజ్ఞానాన్ని మంచి వైపు ఉపయోగించుకోకుండా.. దేశంలో ఆర్ఎస్ఎస్, బీజేపీ చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తున్న అభ్యుదయ వాదులను, కమ్యూనిస్టులను, నక్సలిజంను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కేంద్రంపై ఉత్తరాది రాష్ట్రాల ఆజమాయిషీ పెరుగుతుందన్నారు. రాష్ట్రబడ్జెట్ అంకెల గారడీలా ఉందని విమర్శించారు. కే కనకరాజ్ అధ్యక్షత వహించిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, మల్లయ్య, ఓదెమ్మ, మాటేటి శంకర్, రమ, రాజారత్నం, మార్కపురి సూర్య, కుమార్, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల వద్ద మేకలు వధిస్తే చర్యలు

కోల్‌సిటీ, మార్చి 20: మాంసం వ్యాపారులు తమ దుకాణాల వద్ద మేకలను, గొర్రెలను వధిస్తే జరిమానా విధించడంతో పాటు చట్టరీత్యా చర్యలు తప్పవని రామగుండం నగర పాలక సంస్థ అధికారులు హెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ ఆదేశాల మేరకు.. గురువారం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి నేతృత్వంలో పారిశుధ్య విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్మకం దుకాణాల వద్ద మేకలు వధిస్తున్న ముగ్గురు వ్యాపారులకు ఒక్కొక్కరికీ రూ. వెయ్యి చొప్పున జరిమానా విధించారు. కుళ్లిన మాంసం వ్యర్థాలు విచ్చలవిడిగా ముందున్న రోడ్లపై, సమీపంలోని కాల్వల్లో పడవేయడంతో పరిసరాల్లో దుర్గంధం వ్యాపిస్తుందని ఫిర్యాదులు వస్తున్నందున మాంసం దుకాణాలను కల్యాణ్‌నగర్ ప్రాంతం నుంచి తరలించాలని సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులను ఉపయోగించకూడదని ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, మధుకర్, దయానంద్, తదితరులున్నారు.

'కాంట్రాక్ట్ కార్మికుల పెనాల్టీ క్లాసును రద్దు చేయాలి'

రామగిరి, మార్చి 20 : సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ క్లాసును రద్దు చేయాలని సంస్థ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, ఎల్‌వీ సూర్యనారాయణను కలిసి విన్నవించినట్లు ఐఎఫ్‌టీయూ నాయకులు తెలిపారు. డైరెక్టర్లతో జరిగిన చర్చల అనంతరం పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఆర్జీ-3లో టెండర్లలో కాంట్రాక్టర్లు పాల్గొనకుండా నిరసన చేపట్టిన విషయంతో పాటు ఆర్జీ-3లో చాలా మంది కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడుతున్నారని, డైరెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సత్వరమే యాజమాన్యం జోక్యం చేసుకొని త్వరగా పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి వెంకన్న, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, సంజీవ్, రమేశ్, లింగయ్య, సంపత్, తిరుపతి పాల్గొన్నారు.

గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

యైటింక్లయిన్ కాలనీ మార్చి 20 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో పని చేస్తూ విధులకు గైర్హాజరవుతున్న కార్మికులకు అధికారులు కౌన్సెలింగ్ ఇచ్చారు. 2024-25 వార్షిక సంవత్సరంలో వంద మస్టర్లు పూర్తి చేయని, 99 మంది ఉద్యోగులను గని మేనేజర్ పీ రవికిరణ్ గుర్తించి, గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. విధులకు గైర్హాజర్ గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విధులకు గైర్హాజరుతో ఉద్యోగ భద్రతకు ముప్పువాటిల్లుతుందన్నారు. డీవైపీఎం శ్యాంప్రసాద్, జీఎం కమిటీ సభ్యుడు మామిడి మహేందర్, కుమరాస్వామి పాల్గొన్నారు.

కొత్తగూడెంలో గుర్తింపు సంఘం నిరాహార దీక్ష

గోదావరిఖని, మార్చి 20 : గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గురువారం సింగరేణి గుర్తింపు సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ఒకరోజు నిరాహారదీక్ష నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య దీక్షను ప్రారంభించి మాట్లాడారు. కొత్తగూడెం రీజియన్ పరిధిలో వీకే -7ఓసీ, సత్తుపల్లి ఓసిలలో బొగ్గు తీసే పనిని కాంట్రాక్ట్ ఇవ్వడానికి వ్యతిరేఖిస్తూ ఈ దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికైన యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి బొగ్గు తీసే పనిని కాంట్రాక్ట్‌కు కాకుండా సింగరేణి ఉద్యోగులు తీసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు వంగ వెంకట్, మల్లికార్జున్ రంగు శ్రీను ఉన్నారు.

ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

పెద్దపల్లి కమాన్, మార్చి 20 : ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా పూర్తయినట్లు ఇంటర్ బోర్డు జిల్లా నోడల్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ,కామర్స్ పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. పరీక్షకు 4,532 మంది హాజరు కావాల్సి ఉండగా, 4,428 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 97.7 హాజరు శాతం నమోదైందని చెప్పారు.

పట్టుబట్టారు.. రోడ్డు సాధించారు

రోడ్డు పనులు చేపడుతున్న అధికారులు

కోల్‌సిటీ, మార్చి 20 : వారంతా పట్టుబట్టారు.. ఆ వీధికి రోడ్డు సాధించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 33వ డివిజన్‌లో రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఆగ్రహించిన మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీశ్ ఆధ్వర్యంలో బస్తీ ప్రజలు ఈ నెల 3న కాలనీలో మండుటెండలో నాలుగు గంటల పాటు బైఠాయించారు. కలెక్టర్ వచ్చేంత వరకు విరమించమని పట్టుబట్టి భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో కార్పొరేషన్ అధికారులు పదిహేను రోజుల్లో రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం.. గురువారం అధికారులు రోడ్డు పనులను ప్రారంభించగా, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

చిల్లపల్లి పంచాయతీలో రాజస్థాన్ ప్రజాప్రతినిధులు

మంథని రూరల్, మార్చి 20 : చిల్లపల్లి పంచాయతీని రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు గురువారం సందర్శించారు. దేశ స్థాయిలో ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డును పొందిన చిల్లపల్లి పంచాయతీని వీక్షించడంతో పాటు పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను పరిశీలించడంతో పాటు అడిగి తెలుసుకున్నారు. స్టేట్ నోడల్ ఆఫీసర్ అనీల్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి బుచ్చయ్య, డీఎల్‌పీవో సతీశ్ కుమార్, శశికళల పాల్గొన్నారు.

కుక్కలగూడూర్‌లో 'నేనుసైతం'

పాలకుర్తి, మార్చి20 : కుక్కలగూడూర్‌లో 'న